డా॥ వై.ఎస్.ఆర్.

రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన, పశుపోషణ, మత్స్యకార
మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక

సంపుటి - 02 | సంచిక - 04 | అక్టోబర్ 2021 | పేజీలు - 44

మిథైల్ యుజినాల్ ఎర (ల్యూర్) వినియోగం

పంటలు : మామిడి, జామ, బొప్పాయి, నిమ్మ మరియు ఇతర పండ్ల పంటలు

పర్యవేక్షణ కొరకు

- ఒక చదరపు కిలోమీటర్ కి ఎరల సంఖ్య: 1
- సమయం: ఏడాది పొడవునా
- భర్తీ: 30-40 రోజులకి ఒకసారి
- ఒక చదరపు కిలోమీటర్ వినియోగించు ఎరల సంఖ్య : 8 – 12/ ఏడాదికి

ప్రాంతాలవారీగా నియంత్రణ కొరకు

- ఒక ఎకరాకి వినియోగించు ఎరల సంఖ్య : 6 - 10
- సమయం: **పండ్ల తయారీ సమయం నుండి కోతకి వచ్చేవరకూ**
- భర్తీ: **30-40 రోజులకి ఒకసారి**
- ఒక ఎకరాకి ఒక సీజన్లో వినియోగించు మొత్తం ఎరల సంఖ్య: **12-20 లేదా 18-30 (పంటను బట్టి)**

ఎర (ల్యూర్) వినియోగం

పంటలు : దోసకాయ, పుచ్చకాయ, గుమ్మడికాయ, కాకరకాయ, పొట్లకాయ, దొండకాయ, బీరకాయ, సొరకాయ మరియు ఇతర దోస పంటలలో మరియు కొన్ని పండ్ల జాతులు (మామిడి, జామ, సపోట, నిమ్మ ....)

పర్యవేక్షణ కొరకు

- ఒక చదరపు కిలోమీటర్ కి ఎరల సంఖ్య: 1
- సమయం: ఏడాది పొడవునా
- భర్తీ: 30-40 రోజులకి ఒకసారి
- ఒక చదరపు కిలోమీటర్ వినియోగించు ఎరల సంఖ్య : 8 – 12/ ఏడాదికి

ప్రాంతాలవారీగా నియంత్రణ కొరకు

- ఒక ఎకరాకి వినియోగించు ఎరల సంఖ్య : 6 - 10
- సమయం: **పండ్ల తయారీ సమయం నుండి కోతకి వచ్చేవరకూ**
- భర్తీ: **30-40 రోజులకి ఒకసారి**
- ఒక ఎకరాకి ఒక సీజన్లో వినియోగించు మొత్తం ఎరల సంఖ్య: **12-20 లేదా 18-30 (పంటను బట్టి)**

ఎర (ల్యూర్) కు ఆకర్షించబడిన పండు ఈగలు

పుచ్చకాయను ఆశించు పండుఈగ బ్యాక్ట్రోసిరా కుకుర్బిటే | బ్యాక్ట్రోసిరా టవు | బ్యాక్ట్రోసిరా నిగ్రోఫెమోరాలిస్ | బ్యాక్ట్రోసిరా కాడేటా

యు. వేణుగోపాల్, రీసెర్చ్ అసోసియేట్ (సస్యరక్షణ), ఏరువాక కేంద్రం, కర్నూలు, కె.నీలిమ, యంగ్ ప్రొఫెషనల్-II

కె.వి.కె. ఉటుకూరు, కడప, డా. రూప్ సౌజన్య శాస్త్రవేత (మొక్కల ప్రజనన శాస్త్రం), దానిమ్మ జాతీయ పరిశోధన

సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 155251 కు రైతుల ప్రశ్నలు - సమాధానాలు

వ్యవసాయ పంటలు

1. కె.గురు స్వామి, లింగంబోడు గ్రా.,అవుకు మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 9502443310.

ప్ర. వరి నారుమడిలో ఆకులు తెల్లగా అయిపోతున్నాయి నివారణ తెలుపండి?

జ. వరి నారుమడిలో ఇనుప ధాతులోపం ఆశించినది.నివారణకు అన్నబేధి 2.5 గ్రాములు + 0.5 గ్రాములు నిమ్మ ఉప్పు, లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

2. మల్లి కార్జున, ప్రత్తికొండ గ్రా., ప్రత్తికొండ మం., కర్నూలు జిల్లా. ఫోన్ : 9912266156.

ప్ర. ఆముదం పంటలో ఆకులపై లద్దె పురుగు ఉంది నివారణ తెలుపండి?

జ. ఆముదం పంటలో ఆకులపై నామాల పురుగు ఆశించి నది.నివారణకుఎసిపేట్ 1.5గ్రాములు లేదా నోవాల్యురాన్ 1 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

3. ధ్రువ కుమార్, పెద్దకంబదూరు గ్రా., రుద్రవరం మం., ప్రకాశం జిల్లా. ఫోన్ : 6303842482.

ప్ర. మొక్కజొన్న పంటలో కాండం కుళ్లి పోయి చిన్నచిన్న పురుగులు వస్తున్నాయి మొక్కలు చనిపోతున్నాయి నివారణ తెలుపండి?

జ. మొక్క జొన్న పంటలో కాండం కుళ్ళు తెగులు ఆశించినది. నివారణకు హెక్సాకొనజోల్ -2 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి .

4. కె.వెంకట కృష్ణా రెడ్డి, పోచంపల్లి గ్రా., జగ్గయ్యపేట మం., కృష్ణా జిల్లా. ఫోన్ : 9908530424.

ప్ర. వరి నాటుకునే సమయంలో తీసుకునే జాగ్రత్తలు తెలుపండి?

జ. వరి నాటే సమయంలో ఆకులు కొనలు త్రుంచి నాటుకోవాలి. తద్వారా కాండం తొలుచు పురుగు నాటిన 20 రోజులు వరుకు నివారించవచ్చు.

5. యన్. కాంతయ్య, జొన్నగిరి గ్రా., తుగ్గలి మం., కర్నూలు జిల్లా. ఫోన్ : 9573910960.

ప్ర. ప్రత్తి పంట వేసి 60 రోజులైయింది పచ్చ దోమ, తెల్ల దోమ ఉంది అదే విధంగా పూత కూడా రాలిపోతుంది నివారణ తెలుపండి?

జ. ప్రత్తి పంటలో పచ్చ దోమ, తెల్ల దోమ నివారణకు గాను డైఫెంథియురాన్ 1.25 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.అదే విధంగా పూత రాలకుండా ఎకరానికిప్లానోఫిక్స్ 40 మి.లీ పిచికారీ చేసుకోవాలి.

6. సత్యనారాయణాచారి, టి.నరసాపురం గ్రా., టి.నరసాపురం మం., పశ్చిమ గోదావరి జిల్లా, ఫోన్ : 9866186406.

ప్ర. వరి పంట వేసి 35 రోజులు అవుతుంది తుంగ మరియు గడ్డి జాతి మొక్కలు ఉన్నాయి కలుపు మందు తెలుపండి?

జ. వరి పంటలో తుంగ మరియు గడ్డి జాతి మొక్కలు నివారణకు ఎకరానికి 2,4-డి సోడియం సాల్ట్ 400 మి.లీ పిచికారీ చేసుకోవాలి.

7. వెంకటేశ్వర్లు, పెద్దమంతూరు గ్రా., రొద్దం మం., అనంతపురం, ఫోన్ : 9550093504.

ప్ర. పొద్దు తిరుగుడు పంటలో ఆకుల మధ్య ఈనె దగ్గరగా వుండే బాగం ఎండిపోయి తరువాత నల్లగా మరి వంకరలు తిరుగు తున్నాయి నివారణ తెలుపండి?

జ. పొద్దు తిరుగుడు పంటలోనెక్రోసిస్ తెగులు ఆశించినది. నివారణకు ఇమిడాక్లోరోప్రిడ్ 0.4 మి.లీ/లీటరు లేదా థయోమిథాక్సాన్ 0.25 గ్రాములు/లీటరు లేదా ఫిప్రోనిల్ 2మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

ఉద్యాన శాఖ :

8. చెంచలయ్య, పడమట వెంకటాపురం గ్రా., దొనకొండ మం., ప్రకాశం జిల్లా. ఫోన్ : 9618261120.

ప్ర. మిరప నాటి 10 రోజులు అయింది పై ముడత, క్రింది ముడత ఉంది. ఈ రోజు డైఫెంథియురాన్ పిచికారీ చేశాను ఇంకేమైనా పిచికారీ చేయాలా?

జ. మిరప పంటలో ఎకరానికిఫిప్రోనిల్ గుళికలు 10 కిలోలు మొక్క నాటిన 15 రోజులకు మరియు 45రోజులకు వేసుకోవాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

9. గోవిందరావు, గుంటుపల్లి గ్రా., ఇబ్రహీంపట్నం మం., కృష్ణా జిల్లా. ఫోన్ : 7569225729.

ప్ర. మామిడితోటలో ఆకులుమాడిపోతున్నాయి నివారణ తెలుపండి?

జ. మామిడితోటలో ఆకు మాడు తెగులు ఆశించినది. నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు/లీటరు నీటికి పిచికారీ చేయవలెను.

10. రమణ, చిన్న పూజల గ్రా., ప్యాపిలి మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 8179998675.

ప్ర. క్యాలీ ఫ్లవర్ పంటలో బూజు ఉంది నివారణ తెలుపండి?

జ. క్యాలీ ఫ్లవర్ పంటలో బూజు తెగులు ఆశించినది.నివారణకు క్లోరథలోనిల్ 50%, మెటలాక్సిల్ M 3.75 SC 2 మి.లీ/ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

11. యు.వీరాంజయులు, ఏటుకూరు గ్రా., ఆస్పరి మం., కర్నూలు జిల్లా. ఫోన్ : 9533656217.

ప్ర. ఉల్లి పంటలో ఉల్లి గడ్డలు కుళ్ళి పోతున్నాయి నివారణ తెలుపండి?

జ. ఉల్లి పంటలో స్క్లెరోషియల్ తెల్లకుళ్ళు తెగులు ఆశించింది. నివారణకు మెటలాక్సిల్ 1 గ్రాము/ లీటరు నీటికి కలిపి మొక్కలు మొదళ్ళు ఉల్లి గడ్డలు బాగా తడిచేటట్లుగా పిచికారీ చేసుకోవాలి.

12. శ్రీనివాసరావు, దాచేపల్లి గ్రా., దాచేపల్లి మం., గుంటూరు జిల్లా. ఫోన్ : 9912101590.

ప్ర. అధిక వర్షాలవలన మిరప పంటలో ఆకులు ఎర్రగా అవుతున్నాయి నివారణ తెలుపండి?

జ. మిరప పంట అధిక వర్షాలకు తట్టుకోవటానికి ఎకరానికి 19:19:19 ను 1 కిలో పైపాటుగా పిచికారీ చేసుకోవాలి.

13. వంశీ కృష్ణ, అలగాయపాలం గ్రా., ఉలవపాడు, ప్రకాశం జిల్లా. ఫోన్ : 7893041167.

ప్ర. చేమ దుంప పంటలో ఆకులపై మచ్చలు ఉన్నాయి నివారణ తెలుపండి?

జ. చేమ దుంప పంటలో ఆకు మచ్చ తెగులు ఆశించినది. నివారణకు మెటలాక్సిల్2గ్రాములు/లీటరు నీటికి కలిపి 20రోజులు వ్యవదిలో 2సార్లు పిచికారీ చేసుకోవాలి.

14. కిరణ్, చర్ల గ్రా., తెర్లాం మం., విజయనగరం జిల్లా. ఫోన్ : 8639384883.

ప్ర చామంతి తోటలో ఆకులపై మచ్చలుఉన్నాయినివారణ తెలుపండి?

జ. చామంతి తోటలో ఆకు మచ్చ తెగులు నివారణకు మాంకోజెబ్ 3 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

మత్స్య శాఖ

15. బాలరాజు, చెలిమెల్ల గ్రా., పాములపాడు మం., కర్నూలు జిల్లా. ఫోన్ : 8500847702.

ప్ర. చెరువు అడుగు భాగమును శుభ్రంగా ఉంచడానికి మరియు దాని క్షీణతను నిరోధించడానికి చేపట్టవలసిన చర్యలు ఏమిటి?

జ. బ్లూమ్ మరియు ఫీడ్ (మేత) యాజమాన్యం సరిగా చేయకపోవడం వలన చెరువు అడుగుభాగం పాడవడం జరుగుతుంది. చెరువు అడుగుభాగము శుభ్రముగా ఉంచుకోవడానికి పంట ప్రారంభంలో 15 డి.ఒ.సి. తరువాత గొలుసు లాగడం (చెయిన్ డ్రాగింగ్) చెయ్యాలి. అయితే 60 డి.ఒ.సి. తరువాత గొలుసులాగడం మంచిది కాదుఅది మరింత హాని కలిగిస్తుంది.మరియు చెరువులో సీడ్ స్టాక్ చేసే ముందు భాగా బీటలు వచ్చే వరకు ఎండ బెట్టి చెరువు క్షారత (పి.హెచ్) ఆధారంగా సున్నం చల్లుకొని నీరు పెట్టవలెను.

16. వెంకటరమణ, హరిపురం గ్రా., సరిబుజ్జిలి మం., శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 6281858802.

ప్ర. వెనామి సాగు చేయుటకు అనుకూలమైన సీజన్ (కాలం) ఏది?

జ. రెండు సీజన్లలో వెనామి రొయ్యల సాగు చేపడుతారు. మొదటి సీజన్ ఫిబ్రవరి/మార్చి నుంచి జూన్/జూలై వరకు, మరియు రెండవ సీజను ఆగస్టు/సెప్టెంబర్ నుండి నవంబర్/డిసెంబర్ వరకు సాగు చేసుకోవచ్చు.

17. దుర్గారావు, ఆర్.కె.హనుమంతపురం గ్రా., సంత బొమ్మాళి మం., శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 9177359701.

ప్ర. క్వాలిటీ వెనామి సీడ్ (పి.యల్) ఎక్కడ తీసుకొనవలెను?

జ. వెనామి యొక్క బ్రూడ్ స్టాక్ దిగుమతి, పి.యల్ (సీడ్) ఉత్పత్తి మరియు సరఫరా చేయుటకు సి.ఎ.ఎ 180 హేచరీలకు అనుమతిని ఇచ్చినది. ఈ జాబితా సి.ఎ.ఎ వెబ్ సైట్లో (www.caa.gov.in) అందుబాటులో ఉన్నది. రొయ్యల సాగు చేయు రైతులుసి.ఎ.ఎలో నమోదు చేసుకుని మరియు నాణ్యత పద్ధతులను పాటించే హేచరీలు దగ్గర నుండి మాత్రమే పి.యల్/సీడ్ ను సేకరించాలి.

సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు

83310 56028
83310 56149
83310 56150
83310 56152
83310 56153
83310 56154

1. రాజశేఖర రెడ్డి, బి. రామదుర్గం గ్రా., డోన్ మం., కర్నూలు జిల్లా. ఫోన్ : 9573909073

ప్ర. కంది పంటలో పూత రాలిపోతున్నది నివారణ తెలుపండి?

జ. కంది పంటలో పూత రాలిపోతుంది.నివారణకు ఎకరానికి మల్టీ-కె 2 కిలోలు మరియు బోరాక్స్ 2గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

2. అప్పలరాజు, లక్ష్మీపురం గ్రా., భీమిలి మం., విశాఖపట్నం జిల్లా. ఫోన్ : 9866903297

ప్ర. జొన్న పంటలో పొట్టకుళ్ళు తెగులు ఉంది నివారణ తెలుపండి?

జ. జొన్న పంటలో పొట్టకుళ్ళు తెగులు ఆశించినది. నివారణకు సాఫ్ (మాంకోజెబ్ + కార్బండిజమ్ 2.5 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

3. శేఖర్, కాండహతి గ్రా., ఎమ్మిగనూరు మం., కర్నూలు జిల్లా. ఫోన్ :9100793086

ప్ర. ప్రత్తి పంటలో ఆకు అడుగు భాగాన పురుగులు ఉన్నాయి మరియు ఆకులు ముడుచుకు పోతున్నాయి నివారణ తెలుపండి?

జ. ప్రత్తి పంటలో రసం పీల్చు పురుగులు ఆశించినవి. నివారణకు థయోమిథాక్సాన్ 2 గ్రాములు/ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

4. శివారెడ్డి, పి.కొత్తపల్లి గ్రా., సిద్దవటం మం., కడప జిల్లా. ఫోన్ : 9490871455

ప్ర. వరి పంట లో ఆకులు ఉల్లి కాడలు మాదిరి మారిపోతున్నాయి నివారణ తెలుపండి?

జ. వరి పంట లో ఉల్లికోడు ఆశించినది.నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 10 కిలోలు చొప్పున వేసుకోవాలి.

5. ఆనంద్, మారేడుపల్లి గ్రా., ద్వారకా తిరుమల మం., పశ్చిమ గోదావరి జిల్లా. ఫోన్ : 9963141555

ప్ర. కొబ్బరి పంటలో ఆకులు కత్తిరించినట్టు మారుతున్నాయి నివారణ తెలుపండి?

జ. కొబ్బరి తోట లో కొమ్ము పురుగు ఆశించినది. నివారణకు3 నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వలలో ఆకు వలయాలలో 100గ్రాములు వేపపిండి ం150గ్రాములు ఇసుకలో కలిపి చల్లవలెను.పిరమోన్ ఎరలను 4-5 పెట్టి తల్లి కొమ్ము పురుగులను ఆకర్షింపచేసి నాశనము చేయవలెను.ఉధృతి ఎక్కువగా ఉంటే ప్రతీ చెట్టుకు ఫెర్టరా గుళికలు 5-10 గ్రాములు చొప్పున గుడ్డలో కట్టి చెట్టు మొవ్వలలో కట్టవలెను.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

6. సూర్యనారాయణ రెడ్డి, చాపట్ల గ్రా., రాప్తాడు మం., అనంతపురం జిల్లా.
ఫోన్ : 9533656217

ప్ర. టమాటా పంటలోపూత కుళ్లిపోతుంది నివారణ తెలుపండి?

జ. టమాటాపంట లో పూత వైపు కుళ్ళు – శారీరక రుగ్మత – సున్నం (కాల్షియం) తక్కువ అవటం ప్రధాన కారణం. నివారణకు కాల్షియం నైట్రేట్ 10 గ్రాములు/లీటరు నీటికి చొప్పున కలిపి పైరు అంతా తడిచేటట్లుగా 10 రోజుల వ్యవధిలో 3 సార్లు పిచికారీ చేసుకోవాలి.అలాగే డ్రిప్ ద్వారా ఫర్టిగేషన్ పద్ధతిలో ప్రతి ఎకరానికి కాల్షియం నైట్రేట్ 25 కిలోలను టమాటా మొక్కలకు అందించాలి.

7. శ్రీనివాసరావు, వేజెండ్ల గ్రా., గుంటూరు జిల్లా. ఫోన్: 9676964438

ప్ర. నిమ్మ చెట్ల ఆకులపై మచ్చలు ఉన్నాయి నివారణ తెలుపండి?

జ. నిమ్మచెట్ల ఆకులపై గజ్జి తెగులు ఆశించినది.నివారణకు ప్రతి 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ మరియు 1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ మందులను కలిపి వారం రోజుల వ్యవధిలో తెగులు ఉధృతి తగ్గేంతవరకు 2–3 సార్లు పిచికారీ చేసుకోవాలి.

8. వెంకట రమణ, బూదరాయవలస గ్రా., మెరకముడిదాం మం., విజయనగరం జిల్లా.
ఫోన్ : 9494525550

ప్ర. ఆవుకు పొదుగు వాపు ఉంది ఎటువంటి మందులు వాడాలో తెలుపండి?

జ. పొదుగు వాపు తగ్గించటానికి Injection 5 days:-

Dicrysficin -5g; Melonex -15 ml; After 3milkings; Uddercef -I mammary

9. నార్ల వెంకటేశ్వర్లు, నున్న గ్రా., నున్న మం., కృష్ణా జిల్లా. ఫోన్ : 7036794637

ప్ర. మినుము పంటలో ఆకులు పై రంద్రాలు ఉన్నాయి నివారణ తెలుపండి?

జ. మినుము పంటలో మారుకా మచ్చల పురుగు ఆశించినది. నివారణకు ఎకరానికి థయోడికార్బ్ 300 గ్రాములు లేదా నోవాల్యురాన్ 200 మి.లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి.లీ మందులలో ఏదైనా ఒకదానితో 200 లీటర్ల నీటికి కలిపి పురుగు ఉధృతి తగ్గేంతవరకు మందులను మార్చి మార్చి పిచికారీ చేసుకోవాలి.

10. శ్రీనివాసరావు, తంగేడుమల్లి గ్రా., సంతమాగులూరు మం., ప్రకాశం జిల్లా.
ఫోన్ : 6302005612

ప్ర. అరటి పంట లో ఆకులపై గోధుమ రంగు మచ్చలతో ఆకులు ముడుచుకుని పోతున్నాయి నివారణ తెలుపండి?

జ. అరటి పంటలో సిగటోక ఆకు మచ్చ తెగులు ఆశించినది. నివారణకు ఎకరానికి హెక్సాకొనజోల్ 400 మి.లీ లేదా ప్రొపికొనజోల్ 200 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు

1. కంది పంటలో ఆకులపై మచ్చలు వస్తున్నాయి నివారణ తెలుపండి?

జ. కంది పంటలో ఆకు మచ్చ తెగులు ఆశించినది.నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా మెటలాక్సిల్ 2 గ్రాములు/ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

2. మిరప పంటలో మొక్కలు ఎర్రగా మారిపోతున్నాయి నివారణ తెలుపండి?

జ. మిరప పంటలో అధిక వర్షాల వలన మొక్కలు ఎర్రగా మారిపోతున్నాయి.నివారణకు ఎకరానికి 19:19:19 ను 1 కిలో పిచికారీ చేసుకోవాలి.

3. వేరుశనగ పంటలో ఆకులపై మచ్చలు ఉన్నాయి నివారణ తెలుపండి?

జ. వేరుశనగ పంటలో టిక్కా ఆకుమచ్చ తెగులు ఆశించింది. నివారణకు ఎకరానికి హెక్సాకొనజోల్ 400 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

4. నేరుగా విత్తిన వరి పంటలో కలుపు ఉంది నివారణ తెలుపండి?

జ. వరి పంటలో కలుపు నివారణకు అక్సాడయంరిల్ 35-50 గ్రా ఎకరానికి కలిపి పిచికారి చేసుకోవాలి .

5. ప్రత్తి పంటలో దోమ ఎక్కువగా ఉంది నివారణ తెలుపండి?

జ. ప్రత్తి పంటలో తెల్ల దోమ ఆశించినది. నివారణకు డైపెంథి యురాన్ 1.25 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

6. దానిమ్మ పంటలో కాయలపై మచ్చలు వస్తున్నాయి నివారణ తెలుపండి?

జ. దానిమ్మ పంటలో కాయలపై మచ్చలు నివారణకు స్ట్రెప్టోసైక్లిన్ 0.5 గ్రాములు లేదా కాపర్‌ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు మరియు బోరాక్స్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి .

7. మిరప పంట నాటి 25 రోజులు అవుతుంది కలుపు నివారణ గురించి తెలుపండి?

జ. మిరప పంటలో కలుపు ఎకరానికి నివారణకు క్విజలోఫాప్ ఇథైల్ 400 మి.లీ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

8. వంగ పంటలో కాయలోపల పురుగులు ఉన్నాయి నివారణ తెలుపండి?

జ. వంగ పంటలో కాయతొలుచు పురుగు ఆశించినవి. నివారణకు ఎకరానికి ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలి .

9. అరటి పంటలో ఆకులపై మచ్చలు ఉన్నాయి నివారణ తెలుపండి?

జ. అరటి పంటలో ఆకులపై సిగటోక ఆకు మచ్చ తెగులు ఆశించింది. నివారణకు ఎకరానికి ప్రొపికొనజోల్ 200 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

10. వరి పంటలో ఎరువులు యజమాన్యం గురించి తెలుపండి?

జ. వరి పంటలో ఎరువులు 36N : 24P : 24P అనగా 80 కిలోలు యూరియా, 48 కిలోలు ఫాస్ఫరస్, 48 కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్. యూరియాను 3 దఫాలుగా అనగా దమ్ములో దుబ్బు మరియు అంకురం దశలో వేసుకోవాలి. ఫాస్ఫరస్ ఎరువుని ఆకరి దుక్కిలో మాత్రమే వేసుకోవాలి, పొటాష్ ఎరువుని ఆఖరి దమ్ములో సగం మిగతా సగం అంకురం దశలో వేసుకోవాలి.

11. గొర్రెలకి కాళ్ళ దగ్గర పుండ్లు పడుతున్నాయి నివారణ తెలుపండి?

జ. పొటాషియం పర్మాంగనేట్ సొల్యూషన్ తో కడగాలి. Dicrysticin @ 2.5/10 మి.లీ పచ్చి పసుపు + వేప ఆకు కలిపి మెత్తగా చేసి కాళ్ళ దగ్గర రాయాలి.

12. చెరువులో చేపలు నీటి పైభాగాన తలలు పైకెత్తుతున్నాయి కారణం తెలుపండి?

జ. చెరువులో ఆక్సిజన్ తగ్గినందు వలన చేపలు తలలు పైకెత్తు తున్నాయి. కాల్షియమ్ పెరాక్సైడ్ 2 కిలోలు మందును 50 లీటర్ల నీటిలో కలిపి చల్లాలి.లేదా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఒక లీటరు మందును 10 లీటర్ల నీటిలో కలిపి చెరువు మొత్తం చల్లాలి. మరియు చెరువులో ప్లాంక్టన్ గాడత ఎక్కువుగా ఉన్నచో నీటి మార్పిడి చేయవలెను.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

రైతుల స్పందన

నేను వేసిన వరి పొలంలో కలుపు గమనించి సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదించాను. వారి సలహా మేరకు ప్రిటిల్లాక్లోర్ 500 మి.లీ., 25 కే. ఇసుక కలిపి పైరులో చల్లాను. కలుపు తగ్గింది. ఐ.సి.సి. కేంద్రానికి ధన్యవాదాలు.

810658529
అప్పారావు
లక్ష్మీపురం గ్రా.,
పోలవరం మం.,
తూర్పు గోదావరి జిల్లా

77020669550
ఎ. శ్రీశైలం
కసరబాగ గ్రా.,
చందల్లపాడు మం.,
కృష్ణా జిల్లా

నేను వేసిన పసుపు పైరులో ఆకులపై మచ్చలు కనిపించాయి. ఐ.సి.సి. కేంద్రాన్ని సంప్రదించగా వారిచ్చిన సలహా మేరకు ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 యం.యల్. + మాంకోజెబ్ 200 గ్రా. 1 లీ. నీటిలో కలిపి పిచికారి చేయమని సలహా ఇచ్చారు. సలహా బాగా పనిచేసింది. కేంద్రానికి కృతజ్ఞతలు.

నా టొమాటో పంటలో ఆకులు చుట్టలుగా చుట్టుకున్నాయి. సమీకృత రైతు సమాచార కేంద్ర సలహా మేరకు ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 ఎం.ఎల్ 1 లీ. నీటిలో కలిపి పిచికారి చేశాను. 4 రోజులలో పైరులో ఆకులు యధాస్థితికి వచ్చాయి. కేంద్రానికి నా ధన్యవాదాలు.

984989599
రామచంద్రారెడ్డి
చిన్నజల్ల గ్రా.,
ప్యాపిలి మం.,
కర్నూలు జిల్లా

9182507492
బి. వెంకటేశ్వర్లు,
నీరాల గ్రా.,
కారంపూడి మం.,
గుంటూరు జిల్లా

నేను వేసిన మిరప పంటలో వేరు పురుగు (రూట్ గ్రజ్) వున్నది. సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదించగా వారి సలహా మేరకు కార్బో ఫ్యూరాన్ 3 గ్రా., వేపపిండి 200 కి. ఎకరానికి వేయమని సూచించారు. 5 రోజులలో మంచి ఫలితం కనిపించింది. ఐ.సి.సి. కేంద్రానికి ధన్యవాదాలు.

నా పత్తి పంటలో తెల్ల దోమ ఆశించిందని సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదించగా నివారణకు ఐ.సి.సి. సలహా మేరకు ఎసిఫేట్ 300 గ్రా. ఎకరానికి పిచికారి చేశాను. 4 రోజులలోనే తెల్లదోమ పీడ వదిలింది. ఐ.సి.సి. కేంద్రానికి నా ధన్యవాదాలు.

9010332423
పెద్దయ్య
యల్లాపురం గ్రా.,
కొండూరు మం.,
కర్నూలు జిల్లా

9849406051
కన్నప్ప
సింగసముద్రం గ్రా.,
రామకుప్పం మం.,
చిత్తూరు జిల్లా

నా చేమంతి తోటలో ఆకులపై మచ్చలున్నవి. సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదించగా వారి సూచన మేరకు అజోక్సిస్ట్రోబిన్ + మాంకోజెబ్ 200 గ్రా. ఎకరానికి పిచికారి చేయగా మంచి ఫలితం వచ్చింది. ఐ.సి.సి. కేంద్రానికి నా అభినందనలు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

ఉత్తమ సేవలందిస్తున్న ఆర్‌బికె సిబ్బంది

చింతాడ గౌతమి
నీలదేవిపురం గ్రా, బూర్జ మం,
శ్రీకాకుళం జిల్లా

పెంట లక్ష్మణరావు
లచ్చయ్యపేట గ్రా., సీతానగరం మం.,
విజయనగరం జిల్లా

కె. త్రినాథ్
యెండపల్లి గ్రా., కోటవుట్ల మం.,
విశాఖపట్టణం జిల్లా

వి. సత్యప్రియ
వానపల్లిపాలెం గ్రా., ఉప్పలగుప్తం మం.,
తూర్పుగోదావరి జిల్లా

దొంతు దుర్గారావు
యడవల్లి గ్రా., లింగాయపాలెం మం.,
పశ్చిమ గోదావరి జిల్లా

ఉప్పటాల సాయి కిరణ్
మూలపాడు-1 గ్రా., ఇబ్రహీంపట్నం మం.,
కృష్ణా జిల్లా

హెచ్. సుభోదయ కతి
పెదరావూరు-2 గ్రా., తెనాలి మం.,
గుంటూరు జిల్లా

చుండూరి శారద
కలికివాయ గ్రా., సింగరాయకొండ మం.,
ప్రకాశం జిల్లా

షేక్ ఇస్దాని
కరటంపాడు గ్రా., ఆత్మకూరు మం.,
నెల్లూరు జిల్లా

జి. అప్పోజి
చిన్నారిదొడ్డి గ్రా.,
శాంతిపురం మం.,
చిత్తూరు జిల్లా

కె. సాయి క్రిష్ణ
డి. అబ్బవరం గ్రా., రాయచోటి మం.,
కడప జిల్లా

ఇటికల హుస్సేన్ బాష
దంతాలపల్లి గ్రా.,
యల్లనూరు మం.,
అనంతపూర్ జిల్లా

బి. నాగ సురేష్ రెడ్డి
పులిమద్ది గ్రా., నంద్యాల మం.,
కర్నూలు జిల్లా

శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి
గౌ. ముఖ్యమంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్.

శ్రీ కురసాల కన్నబాబు
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

సకల జీవ రాశికి ప్రాణాధారమైన నీటిని సక్రమంగా వాడదాం

వివిధ పంటల్లో సమగ్ర నీటి యాజమాన్యం ద్వారా సుస్థిర దిగుబడి సాధిద్దాం

వరి

నాట్లు వేసే పద్ధతి

- నాట్లు వేసేటప్పుడు పల్చటి నీటి పొర
- నాటిన వెంటనే 5 సెం. మీ. నీరు
- మూన తిరిగిన రోజు నుండి దుబ్బు చేయడం పూర్తి అయ్యే వరకు పలుచగా 2-3 సెం. మీ. నీరు ఉండటం.
- చిరు పొట్ట నుండి గింజ గట్టి పడే వరకు 5 సెం.మీ. నీరు
- కోతకు 10 రోజుల ముందుగా నీటిని నెమ్మదిగా తగ్గించాలి.

నేరుగా వెదజల్లే పద్ధతి

- విత్తనం వేసినప్పటి నుండి పొట్ట దశ వరకు నీరు నిల్వ ఉండరాదు.
- పొట్ట దశ నుండి పంట కోసే 7-10 రోజుల ముందు వరకు 2 సెం. మీ. నీరు నిల్వ ఉండాలి.

పిలకల దశ

అంకురం ఏర్పడే దశ

పూత దశ

గింజ పాలు పోసుకునే దశ

ప్రత్తి

పూత దశ

కాయ పెరిగే దశ

- ఎక్కువ నీటిని తట్టుకోలేదు.
- భూమిలో తేమను బట్టి 20-25 రోజుల కొకసారి నీరు పెట్టాలి.
- నీటి ఎద్దడికి కీలక దశలు: పూలు ఏర్పడే దశ, పూత దశ,కాయ పెరిగే దశ.
- ఖరిఫ్ లో 2-3 తడులు. రబీలో ఆరు తడులు
- నీటి ముంపునకు గురైనపుడు నీటిని తీసివేసి 2% పొటాషియం నైట్రేట్ మరియు 2% యూరియా మార్చి మార్చి పిచికారీ చేయాలి.

మొక్కజొన్న

- 30-40 రోజుల లోపు పైరుకు అధిక నీరు పెట్ట రాదు
- విత్తేటప్పుడు, విత్తిన 15 రోజులకు, 30-35 రోజులకు, పూత వచ్చిన 15 రోజులకు, గింజ పాలు పోసుకునే దశలలో నీటి తడులు తప్పనిసరి.
- తేమకు సున్నిత దశలు: పంట మోకాలెత్తు దశ, పూత దశ, గింజ పాలు పోసుకునే దశ, గింజ నిండే దశలు.
- సాధారణ పంట కాలంలో 6-8 తడులు అవసరం
- వర్షాభావ పరిస్థితులు తట్టుకొనుటకు విత్తేటప్పుడు ప్రతీ 3-4 చాళ్ళకు లోతుగా ఒక గొడ్డు చాలు వేయడం ద్వారా వర్షపు నీరు ఇంకి 5-12 శాతం దిగుబడి పెరుగుతుంది.

మోకాలెత్తు దశ

పూత దశ

గింజ నిండే దశ

వేరుశనగ

ఊడలు దిగే దశ

- విత్తే ముందు, విత్తిన 20-25 రోజులకు (మొదటి పూత దశలో) నీరు పెట్టాలి.
- నేల స్వభావాన్ని బట్టి 7-10 రోజుల వ్యవధిలో తడులు ఇవ్వాలి.
- తేమ సున్నిత దశలు: ఊడలు దిగే దశ నుండి కాయలు ఊరే దశ వరకు(విత్తిన 45-50 రోజుల నుండి 85-90 రోజుల వరకు).
- స్ప్రింక్లర్ల వాడకం ద్వారా 25% నీటి ఆదా, అధిక దిగుబడులు పొందవచ్చు.
- డ్రిప్ పద్ధతిలో కాయ ఏర్పడే దశ వరకు ప్రతీ 3 రోజులకు నీరు ఇవ్వాలి.

మరింత సమాచారం కోసం 155251 కు కాల్ చెయ్యండి లేదా మీ దగ్గర లో వున్న RBK ను సంప్రదించండి.